
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 27-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:304 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ వేడుక

అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఏటా కొనసాగే సంప్రదాయంలో భాగంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష ప్రసాదించారు. నార్త్ కరోలినాకు చెందిన వాడిల్, గోబుల్ అనే పేరున్న ఈ రెండు టర్కీలకు ఆయన అభయమిచ్చారు. అధ్యక్ష భవనంలోని రోజ్‌గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రంప్ తన అర్ధాంగి మెలానియాతో కలిసి హాజరయ్యారు.




## హెచ్‌పీలో భారీ లేఆఫ్‌లు

- 6 వేల మంది ఉద్యోగుల తొలగింపునకు రంగం సిద్ధం
- ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌పీలో భారీ లేఆఫ్‌లు
- రాబోయే మూడేళ్లలో 6 వేల మంది ఉద్యోగుల తొలగింపు

నవంబర్26,(నిజం చెప్తుతాం)
టెక్ రంగంలో ఉద్యోగాల కోతల పరంపర కొనసాగుతూనే ఉంది. ఆర్థిక మాంద్యం భయాలతో మొదలైన ఈ ప్రక్రియ, ఇప్పుడు కృత్రిమ మేధ వైపు మళ్లుతోంది. తాజాగా, ప్రపంచ ప్రఖ్యాత పీసీ, ప్రింటర్ల తయారీ సంస్థ హెచ్‌పీ కూడా భారీ లేఆఫ్‌లను ప్రకటించి టెక్ వర్గాల్లో కలకలం రేపింది. రాబోయే రెండు, మూడేళ్లలో సుమారు 6 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు కంపెనీ అధికారికంగా వెల్లడించింది.




### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకోవాలన్నదే

# లక్ష్యం...

### సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపిన సీఎం రేవంత్

- ఏరోస్పేస్, రక్షణ రంగాలలో రాష్ట్ర వృద్ధిలో ముఖ్యమైన మైలురాయి
- జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఎల్ఈఏపీ ఇంజిన్ ఎంఆర్ఓ ప్రారంభోత్సవం, ఎం88 ఎంఆర్ఓ శంకుస్థాపన
- సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు.. హైదరాబాద్ అభివృద్ధికి దోహదం చేస్తుంది

హైదరాబాద్,నవంబర్26,(నిజం చెపుతాం)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా (కొత్త సౌకర్యాన్ని ఏర్పాటు చేయడాన్ని స్వాగతించారు. ఇది ఏరోస్పేస్, రక్షణ రంగాలలో రాష్ట్ర వృద్ధిలో ముఖ్యమైన మైలురాయి అని అభివర్ణించారు. జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఎల్ఈఏపీ ఇంజిన్ ఎంఆర్ఓ ప్రారంభోత్సవం, ఎం88 ఎంఆర్ఓ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు.. హైదరాబాద్ అభివృద్ధికి దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్ గా హైదరాబాద్ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు.

### భారత రాజ్యాంగం డిజిటల్ వెర్షన్‌ను

## విడుదల చేసిన రాష్ట్రపతి

- సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం
- మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీ భాషలలో భారత రాజ్యాంగం డిజిటల్ వెర్షన్స్
- రాజ్యాంగం దేశం ఆత్మగౌరవం, గౌరవాన్ని కాపాడింది
- రాజ్యాంగ నిర్మాతలు మన వ్యక్తిగత, ప్రజాస్వామ్య హక్కులను ఎల్లప్పుడూ రక్షించాలి

న్యూఢిల్లీ,నవంబర్26,(నిజం చెపుతాం)



75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీ భాషలలో భారత రాజ్యాంగం డిజిటల్ వెర్షన్‌ను రాష్ట్రపతి ముర్ము విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ కే సంవిధాన్ మై కాలా ఔర్ కాలిగ్రఫీ అనే స్మారక బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఎంపీ మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ఎంపీ రాహుల్‌గాంధీ, ఇతర నేతలు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో అధ్యక్షుడు ముర్ము ప్రసంగించారు. రాజ్యాంగం దేశం ఆత్మగౌరవం, గౌరవాన్ని కాపాడిందన్నారు. రాజ్యాంగ నిర్మాతలు మన వ్యక్తిగత, ప్రజాస్వామ్య హక్కులను ఎల్లప్పుడూ రక్షించాలని కోరుకున్నారని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం చారిత్రాత్మక సందర్భంగా మీ అందరి మధ్య ఉండటం నాకు సంతోషంగా ఉందని, ఇవాళ నవంబర్ 26, 1949న, రాజ్యాంగ సభ సెంట్రల్ హాలులో, రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించే పనిని పూర్తి చేశారు. ఆ సంవత్సరం ఈ రోజున, మేము, భారత ప్రజలు, మన రాజ్యాంగాన్ని ఆమోదించాము. స్వాతంత్ర్యం తర్వాత, రాజ్యాంగ సభ భారతదేశ తాత్కాలిక పార్లమెంటుగా కూడా పనిచేసింది. ముసాయిదా కమిటీ ఛైర్మన్ బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ మన రాజ్యాంగ ప్రధాన వాస్తుశిల్పులలో ఒకరు" అని ఆమె అన్నారు.



### తిరుమలలో మళ్లీ చిరుత

## కలకలం

- భయాందోళనల్లో ఉద్యోగులు
- ఎస్‌వీ యూనివర్సిటీ ఉద్యోగుల క్వార్టర్స్ వద్ద కలకలం
- కోళ్ల షెడ్డుపై దాడికి యత్నం.. సీసీటీవీలో రికార్డు

నవంబర్26,(నిజం చెపుతాం)
తిరుమలలో చిరుతపులి సంచారం మరోసారి కలకలం రేపింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉద్యోగుల నివాస సముదాయం వద్ద ఈరోజు తెల్లవారుజామున ఓ చిరుత సంచరించింది. అక్కడి కోళ్ల షెడ్డుపై దాడికి యత్నించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ ఘటనతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయి.

### హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో

## రియల్ ఎస్టేట్ దందా

రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్

- కులగణన ఆదర్శమని రాహుల్ గాంధీ చెప్పారు కానీ ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని వ్యాఖ్య
- 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, 17 శాతానికి తగ్గించారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నవంబర్26,(నిజం చెపుతాం)
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ ఈరోజు వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు.

## ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'
- 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ

అమరావతి,నవంబర్26,(నిజం చెపుతాం)
చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.





### గ్రేటర్ హైదరాబాద్‌లో కరెంట్

## వైర్లకు గుడ్ బై

- భూగర్భ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- రూ.14,725 కోట్ల భారీ వ్యయంతో ప్రాజెక్టుకు అంచనా
- 27,063 కిలోమీటర్ల మేర ఓవర్‌హెడ్ లైన్ల స్థానంలో యూజీ కేబుళ్లు

హైదరాబాద్,నవంబర్26,(నిజం చెపుతాం)
గ్రేటర్ హైదరాబాద్ విద్యుత్ వ్యవస్థ స్వరూపాన్ని సమూలంగా మార్చేసే బృహత్తర ప్రాజెక్టుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగరంలో ప్రస్తుతం ఉన్న ఓవర్‌హెడ్ విద్యుత్ తీగల స్థానంలో పూర్తిస్థాయిలో భూగర్భ కేబుల్ (యూజీ) వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## సీఎం మార్పు ఊహాగానాలు..

- రాహుల్ గాంధీని కలిసేందుకు డీకే శివకుమార్ ప్రయత్నాలు
- మరోసారి ఢిల్లీ వెళ్లనున్న డీకే శివకుమార్



కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని చెబుతున్నప్పటికీ, ఆ పదవిని దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో డీకే శివకుమార్‌కు రాహుల్ గాంధీ పంపిన సందేశం ఆసక్తికర చర్చకు దారితీసింది.

## రెండో టెస్టులో భారత్ ఘోర పరాజయం

- భారీ టార్గెట్ ఛేదనలో 140 పరుగుల వద్ద కుప్పకూలిన భారత్
- 408 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం
- 2-0 తేడాతో సిరీస్ ను కైవసం చేసుకున్న దక్షిణాఫ్రికా జట్టు

నవంబర్26,(నిజం చెపుతాం)



దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో భారత్ ఘోర ఓటమి పాలైంది. గువాహటి వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో దక్షిణాఫ్రికా భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ టార్గెట్ ను ఛేదించే క్రమంలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 140 పరుగులకే ఆలౌటైంది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా చేసిన 54 పరుగులే అత్యధికం.

# రామగుండం అభివృద్ధిలో చారిత్రాత్మక రోజు!





**- రామగుండం అభివృద్ధే మా లక్ష్యం..**
**- ప్రజల నమ్మకంమే మా బలం**
**-కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..**

రామగుండం నవంబర్ 26, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో.. రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్ర నిర్మాణానికి ఆమోదం లభించడం రామగుండం ప్రజలందరికీ గర్వకారణం.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈ భారీ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేసిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, రామగుండం మజీద్ కార్నర్ వద్ద రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో.. మరియు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో..సాయంత్రం ప్రత్యేకంగా బాణాసంచాలు పేల్చి,స్వీట్లు పంపిణీ చేస్తూ..ప్రజలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ ఆమోదం మాత్రమే కాదు,రామగుండం పునర్వైభవానికి శ్రీకారం!వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలుప్రాంతీయ అభివృద్ధికి నూతన ఆరంభం.రామగుండం ప్రజలు ఎన్నుకున్న నాయకుడు ఇచ్చిన హామీని నెరవేర్చడం,అభివృద్ధి పట్ల రాజ్ ఠాకూర్ నిబద్ధతకు నిదర్శనం.

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజలకు ఇచ్చిన భరోసాను నిలబెట్టుకుంటూ.. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతామని,

రామగుండం అభివృద్ధే మా లక్ష్యం!

ప్రజల నమ్మకమే మా బలమని అన్నారు.

వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు సాధించిన,ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదములు..

**- తెలంగాణ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు..**
**- కన్నూరి సతీష్ కుమార్ తాజా మాజీ కార్పొరేటర్**



రామగుండం నవంబర్ 26, (నిజం న్యూస్)రామగుండంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు నిర్ణయం తెలంగాణ మంత్రి వర్గం తీసుకున్న సందర్భంగా,కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. రామగుండం లో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు కు తెలంగాణ మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడం సంతోషం,ఈ ప్లాంట్ సాధన తీవ్ర కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదములు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి,మరియు ఐ.టి మినిస్టర్ డి శ్రీధర్ బాబుకి,సాంఘిక సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్.కు రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదములు.. రామగుండం ప్రజల దశాబ్దాల ఆకాంక్ష నెర వేరుతున్న సమయం నిజంగా,వెలకట్టలేని సంతోషంను కలిగిస్తుంది. రామగుండంలో.. రాజకీయాలకు అతీతంగా బి,థర్మల్ విస్తరణకు అఖిలపక్ష పోరాట సమితి ఏర్పాటై ప్రజలతో కలసి,సుమారు ఏడు, ఎనిమిది సంవత్సరాలు పోరాటం చేస్తూ.. ఉద్యమించడం జరిగింది.ఈ పోరాటలతో బి థర్మల్ విస్తరణ నినాదం సజీవంగా ఉండింది.అనేక మంది నాయకులు ఈ నినాదం రాజకీయంగా వాడారు తప్ప ఎవరు చిత్తశు ద్ధి తో ప్రయత్నం చేయలేదు.చిత్తశుద్ధి తో ప్రయత్నం చేసి ఈ ప్లాంట్ సాధించిన,ఎమ్మెల్యే కి హృదయ పూర్వక ధన్యవాదములు..ప్రాంత అభివృద్ధి విషయంలో రాజకీయలకు తావు లేదు.రామగుండంలో 800 మెగావాట్ల ఏర్పాటు కు రాజకీయాలకు అతీతంగా,వివిధ రకాల ఆందోళన కార్యక్రమలకు,72 గంటల నిరాహార దీక్ష కు,కరీంనగర్ కలెకరేట్ పాదయాత్ర కు,ఇలా అన్ని పోరాట కార్యక్రమలను రూప కల్పన చేసి,తమ విలువైన సమయం కేటాయించి పోరాటం చేసిన,అఖిల పక్ష పోరాట సమితి కార్యవర్గ నాయకులను అభినందనలు.ఈ పోరాటంలో..సహకరించిన వివిధ వర్గాల కార్మిక,కుల, స్వచ్ఛంద సంఘాల నాయకులకు,ప్రజలకు రామగుండం బి,థర్మల్ విధ్యుత్ విస్తరణ అఖిల పక్ష పోరాట సమితి పక్షాన హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన కార్మిక సంఘాలు..



రామగుండం నవంబర్ 26,( నిజం న్యూస్) కేంద్ర ప్రభుత్వం ఇటివలే ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,సింగరేణి కార్మిక సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టీయుసి,సిఐటియు టిబిజికెఎస్ నాయకులు మద్ది ఎల్లా గౌడ్,టి.రాజిరెడ్డి, మిర్యాలరాజిరెడ్డి, ఎం.శ్రీనివాస్ లు పేర్కొన్నారు.కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ,దేశంలో అనేక దశాబ్దాలుగా.. పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ..వాటిని నాలుగు లేబర్ కోడు లుగా మార్చి సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కోట్ల మంది కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని, వారు ఆరోపించారు. ఇట్టి లేబర్ కోడుల వల్ల కార్మికులకు వేతనాల పెంపు సరిగా ఉ ండదని,సమస్యల పై సమ్మె చేసే హక్కు కోల్పోతారని,సంక్షేమ పథకాలు సరిగా అమలు కావని వారు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పై నాలుగు లేబర్ కోడులను అమలు చేయాలని ఒత్తిడి చేయడం మానుకోవాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,గతంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని,వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో..కార్మిక సంఘాల నాయకులు ఎల్.ప్రకాశ్,కందుకూరి రాజారత్నం,జూపాక రాంచందర్,రంగు శ్రీను, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, విజయలక్ష్మి, సదానందం,మెండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షష్టి వేడుకలు



కాకినాడ, నవంబర్ 26 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం శ్రీ మందేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. షష్టి మహోత్సవంలో భాగంగా స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. ఇంద్రపాలెం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నందు భక్తులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు స్వీకరించినారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ తగు ఏర్పాటులను నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు సోనా సతీష్ తో పాటు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు.

# యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణి పరీక్షను నిర్వహించిన పాక్ నేవీ

కరాచీ: పాకిస్తాన్ నావికాదళం దేశీయంగా అభివృద్ధి చేసిన నౌక-ప్రయోగించే యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిందని సైన్యం తెలిపింది. ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (%×ూా=%) విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ పరీక్షను మంగళవారం స్థానికంగా ఉత్పత్తి చేయబడిన నావికా వేదిక నుండి నిర్వహించబడింది.ఇది దేశ రక్షణ సామర్థ్యాలను పెంచుతుందని, పాకిస్తాన్ నావికాదళం తన కొత్త ఓడ-ప్రయోగ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



కాకినాడ, నవంబర్ 26 (నిజం ప్రతినిధి): కాకినడలోని మౌంట్ కార్మెల్ స్కూల్ ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించడం, మరియు రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పాటించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా, పాఠశాల యాజమాన్యం ఒక అవగాహన సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, దాని రూపకల్పన చరిత్ర మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ పాత్ర గురించి వివరించారు. ముఖ్యంగా, భారతదేశ పౌరులు తమ హక్కులు మరియు బాధ్యతలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో అత్యంత ముఖ్యభాగంగా, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరూ కలిసి భారత రాజ్యాంగ ప్రవేశిక సారాంశాన్ని ఉచ్చరిస్తూ, అందులోని సమానత్వం, స్వేచ్ఛ, లౌకికవాదం మరియు సోదరభావం వంటి ఆదర్శాలను పాటించడానికి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం, అనేక మంది విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యత గురించి, అలాగే రాజ్యాంగ విలువలు మరియు చట్టం ముందు అందరూ సమానం అనే అంశంపై స్పీచ్‌లు ఇచ్చారు. విద్యార్థులు తమ ప్రసంగాలలో రాజ్యాంగం దేశ ప్రగతికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారమని స్పష్టం చేశారు.పాఠశాల మానేజింగ్ డైరెక్టర్ నానిశెట్టి వీరంజనేయ సాయిరామ్ మాట్లాడుతూ, విద్యార్థులలో బాల్యం నుంచే పౌర బాధ్యత మరియు రాజ్యాంగ విలువలు పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలియజేశారు.జారీ చేసిన వారు:మౌంట్ కార్మెల్ స్కూల్ యాజమాన్యం,ఇంద్రపాలెం, కాకినాడ రూరల్.

# జిల్లాలో ఘనంగా సంవిధాన్ దివాస్ కార్యక్రమం





కాకినాడ, నవంబర్ 26 (నిజం ప్రతినిధి) భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సంవిధాన్ దివాస్ కార్యక్రమం బుధవారం సాంఘిక సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ, కలెక్టరేట్ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ మానీషా.. సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, డిప్యూటీ కలెక్టర్ జి.రత్నమణి, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ తదితరులతో కలిసి భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మానీషా.. అందరితో కలిసి రాజ్యాంగ పీఠికను ముక్తకంఠంతో చదివి, పవిత్ర రాజ్యాంగ స్ఫూర్తిని చాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ఆమోదం పొందిందన్నారు. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చిందని, తద్వారా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని ఆమె తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును సంవిధాన్ దివాస్ గా "హమారా సంవిధానం- హమారా స్వాభిమాన్" అనే ఇతివృత్తంతో జరుపు కుంటున్నామన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన పవిత్ర రాజ్యాంగం స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో పెంపొందించుకొని రాజ్యాంగ ఆశయాలకు, విలువలను కాపాడేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రైనీ కలెక్టర్ మానీషా, డీఈవో, సోషల్ వెల్ఫేర్ జేడీ, డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ ఏవో చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్, 26..,నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ... ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిరక్షణతో పాటు విధులను కూడా నిర్వర్తించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నేటికి మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా రాజ్యాంగం ఆశయాన్ని నెరవేర్చడానికి భారతీయులంతా కృషి చేయాలన్నారు. ఎన్.ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు జి.మాణిక్యం,ఎ.శ్రీనివాస్,ఎన్.సుధాకర్, మోడరన్ స్టాప్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మురమండలో ఘనంగా శ్రీ ఆంజనేయ విగ్రహ శంకుస్థాపన



తూర్పుగోదావరి జిల్లా (కడియం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 26..నిజం చెపుతాం న్యూస్..కడియం మండలం మురమండ గ్రామ పంచాయతీ పరిధిలోని దొరగారి తోట కాలనీ లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.కాలనీ కి చెందిన రాజాన మాలునాయుడు దేవి దంపతులతో పురోహితులు నాగదేవర విశ్వనాథ శర్మ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా రాజాన మాలునాయుడు మాట్లాడుతూ కాలనీ లో 200 కుటుంబాలు నివాసం ఉ ంటున్నామని, 5 అడుగుల బేస్మెంట్ 15 అడుగుల ఎత్తు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి 50 వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారని, వారికి కమిటీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తి భాస్కరరెడ్డి, ప్రత్తిపాటి రామారావు చౌదరి, వట్టికూటి జానకి రామయ్య, దేవళ్ళ రామ్మోహన్రావు, గన్ని రామారావు, ఈదర దీనదయాళ్, అయినవల్లి రుక్మిణీ వెంకటేశ్వరరావు, ముద్రగడ జెమినీ, రత్నం అయ్యప్ప, చెక్కపల్లి మురళీకృష్ణ, తూము శ్రీను, సూరంపూడి భరత్, అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# డాక్టర్ అరుణకుమారికి రీసెర్చ్ ఎక్స్ లెన్స్ అవార్డు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26: (నిజం చెప్పుతాం న్యూస్) కొత్తగూడెంప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ పాల్వంచలో హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ టి. అరుణ కుమారికి గిరిధారిలాల్ ఘాసిరాం సిహాగ్ రీసర్చ్ ఎక్సెలెన్స్ అవార్డు లభించింది. రీసెర్చ్ లో ఆమె సాధించిన ఘనతకు గాను ఆమెకు ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు 30 నేషనల్ మరియు ఇంటర్నేషనల్ రీసెర్చ్ పేపర్స్ ను ఆమె ప్రజెంట్ చేశారు. ఈ సందర్భంగా శోధ్ సమాలోచన అనే అంతర్జాతీయ పత్రిక వారు నిర్వహించిన పోటీలో డాక్టర్ టి.అరుణ కుమారికి ప్రథమ స్థానం లభించడంతో పాటు రీసెర్చ్ ఎక్సలెంట్ అవార్డు కూడా ఇవ్వబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అభినందనలు తెలియచేస్తూ, భవిష్యత్తులో మరిన్ని హిందీ పరిశోధనలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

## నిర్మల్ అటవీ శాఖ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





నవంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది భారత రాజ్యాంగానికి విధేయతగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ నాగిని బాను,ఎఫ్ఆర్ఓ రామకృష్ణ,అరుణ్,రాజేంద్ర కుమార్ (ఎఓలు)నజీర్ ఖాన్(డివై ఆర్ఓ)తోపాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రజాస్వామ్య బలపర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో వైభవంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు"



నవంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)త్రిబుల్ ఐటీ బాసర లో ఎస్.సి., ఎస్.టి. సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ రేవల్లి అజయ్ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉప ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ ఈ మురళీధర్షన్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉపకులపతి గోవర్ధన్ ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ మూల సూత్రాలు, ప్రవేశిక, ఆదేశ సూత్రాలు, ప్రాథమిక హక్కులు, వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి తీసుకున్న అంశాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలందరూ రాజ్యాంగ ఫలాలను అందుకోవాలని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు పాటుపడాలని కోరారు. ప్రొఫెసర్ ఈ మురళీ దర్శన్ మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న పార్లమెంటరీ కమిటీలో బాబు రాజేంద్రప్రసాద్ ప్రవేశపెట్టగా, ఆమోదం ముద్ర వేశారని వివరించారు. భారత రాజ్యాంగంలో ఉద్యోగులకు కార్యనిర్వహణలో కీలకమైన బాధ్యత ఉందని, దీన్ని గుర్తించి ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.డాక్టర్ రేవల్లి అజయ్ మాట్లాడుతూ రాజ్యాంగం ముసాయిదా కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవహరించారని అందుకే ఆయన రాజ్యాంగ పితామహునిగా పేరు పొందారని అన్నారు.అనంతరము అందరూ భారత రాజ్యాంగ పీఠికను పఠనం చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఓ. డా.రాజేష్, అసోసియేట్ డీన్లు డా. విటల్, డా.మహేష్, ఎస్ .శేఖర్, డా.జి నాగరాజు, చీఫ్ వార్డెన్ టి. మధుసూదన్ రెడ్డి, అన్ని విభాగాధిపతులు, బోధన బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ బాధ్యత మన అందరిదీ...



నేరడిగొండ / సోనాల నవంబర్ 26(నిజం న్యూస్, రిపోర్టర్ ):సోనాల మండల కేంద్రంలోని 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచన రాజ్యాంగ వ్యతిరేక పార్టీలు మానుకోవాలని, లౌకిక భారతదేశంలో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తిన వారికి రావలసినవట వారికి దక్కాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బోథ్ మండల అధ్యక్షులు అమృత్ రావ్ పాటిల్ , బిసి సంఘం నాయకులు గాజుల పోతున్న, లోలపు పోశెట్టి, రిటైర్డ్ ఆర్మీ ఇర్ల సాయన్న , మైనార్టీ నాయకులు మహిమూద్, తదితరులు పాల్గొన్నారు..

## అంతఃక్రియల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ నవంబర్ 26(నిజం న్యూస్ రిపోర్టర్ ): నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి భౌతికకాయానికి నివాళులర్పించి వారి అంతఃక్రియల్లో పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లనే స్వేచ్ఛ సమానత్వం



తలమడుగు నవంబర్ 26( నిజం చెపుతాం ప్రతినిధి) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కజ్జర్ల గ్రామం లో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు తదనంతరం హెడ్ మాస్టర్ కొమ్ము జ్యోతి మాట్లాడుతూ దేశ ప్రజలందరికి స్వేచ్ఛ సమానత్వం సోదరభావం రాజ్యాంగం వల్లనే లభించాయని ఈ రాజ్యాంగం నవంబర్ 26 1949 న భారత పార్లమెంట్ ఆమోదించడం జరిగిందని తెలియజేశారు ఈ రాజ్యాంగ దినోత్సవాన్నీ మొదటిసారిగా దేశవ్యాప్తంగా 2015 నవంబర్ 26 న జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల కజ్జర్ల లో క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి ఎలిజబెత్ రాణి శంకర్ సంతోషి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## బిసిలకు నమ్మక ద్రోహం చేసిన కాంగ్రెస్

### - సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెబుతాం



తలమడుగు నవంబర్ 26( నిజం చెపుతాం ప్రతినిధి ): మండలంలోని సుంకిడి గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామి ని వేడుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను అయ్యప్ప స్వామి భక్తులు శాలువా తో సత్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలను కాంగ్రెస్ నమ్మక ద్రోహం చేసిందని 42% రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపి కొన్ని మండలాల్లో ఒక్క సీటు కూడా బిసి క్యాటగిరీ వారికి కల్పించలేదని మండిపడ్డారు గతంలో ఉన్న 22% పాత రిజర్వేషన్లు కూడా తీసేయడం సిగ్గుచేటని అన్నారు కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ప్రేమ లేదని కేవలం రాజకీయ పబ్బం గడపడానికే బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మబలికారని ప్రజలందరూ ముఖ్యం గా బీసీ బిడ్డలు తమకు జరిగిన అన్యాయం పైన ప్రభుత్వన్ని నిలదీసి వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బారస పార్టీ మండల తోట వెంకటేష్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్ కుమార్ నాయకులు అభిరామ్ రెడ్డి కేదారేశ్వర్ రెడ్డి అబ్దుల్లా నిత్యడీ గంగాధర్ జువ్వక నర్సింగ్ రాంబాయి పల్లవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన లక్ష్మీ నరసింహ ఆలయ దాతగా వికలాంగురాలు



లోకేశ్వరం మండలంలోని బామ్ని కె గ్రామంలో గల పురాతన లక్ష్మీనరసింహ ఆలయం వర్షకాలం భారీ వర్షాలకు పై కప్పు కూలిపోయింది. గత 40 సంవత్సరాల క్రితం అల్లాడి వంశీయులు నిర్మించిన లక్ష్మీనరసింహ ఆలయం పెంకుటిల్లు ల ఉండేది. భారీ వర్షాలకు పైకప్పు కూలిపోవడంతో అల్లాడి వంశీయులలో ఒకరైన అల్లాడి ధర్మాబాయి ప్రస్తుతం నిజామాబాద్ నివాసులు నూతన ఆలయం నిర్మించాలని ముందుకొచ్చి గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామస్తుల సహకారంతో పాత గుడిని తొలగించి బుధవారం నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమకు తోచిన సహాయం చేస్తామని గ్రామ ప్రజలు అన్నారు. అలాగే అధికారులు స్పందించి ఆలయ నిర్మాణానికి సహాయం చేయాలని కోరారు.

## ప్రెస్ క్లబ్ సలహాదారుడిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ వెంకయ్యగారి భూమయ్య రాజీనామా



నవంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ వెంకగారి భూమయ్య తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు, ముఖ్యంగా సీనియారిటీ కలిగిన పాత్రికేయులకు ప్రెస్ క్లబ్‌లో సరైన గౌరవం, ప్రాధాన్యం లేకపోవడం ఇందుకు ముఖ్య కారణమని ఆయన వెల్లడించారు. ప్రెస్ క్లబ్‌లో విలువలు మరుగున పడుతున్నాయని, అనుభవజ్ఞులైన జర్నలిస్టులకు తగిన స్థానం కల్పించని పరిస్థితుల్లో గౌరవ సలహాదారుడి పదవిని కొనసాగించడం సాధ్యం కాదని భూమయ్య అన్నారు. అయితే, ప్రెస్ క్లబ్ సభ్యుడిగా మాత్రం కొనసాగుతానని, జర్నలిస్టుల హక్కుల కోసం, మీడియా విలువల కోసం తన వంతు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణ సొమ్ము జమ**

**- ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ.**

**- మధిర నియోజకవర్గం లోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం**



మధిర,నవంబర్ 26 నిజం చెపుతాం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పసునూరు మోడల్ స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నాగారం నవంబర్ 26.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బుధవారం నాడు ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వేముల బాలరాజు మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం అతి దృఢమైనదని ,ఈ రాజ్యాంగం రచించడంలో అంబేద్కర్ పాత్ర చాలా ముఖ్యమైనదని ,అంబేద్కర్ భారతదేశ ప్రజలకు చేసిన సేవలు అమోఘమని , ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలు చదివి వారి యొక్క బాటలో నడవాలని విద్యార్థులను కోరారు .ఈ సందర్భంగా పాఠశాల సోషల్ ఫోరం ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు రవి సాధన మహేష్ వెంకన్న ఉపాధ్యాయులు లింగరాజు సోమ సుందర్ కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ మహేష్ లింగయ్య కలింగయ్య శ్రావణ్ రాధా విజయలక్ష్మి హసీనా వెంకటరమణమరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రాజ్యాంగం పౌరులకు వరం..

**-జిల్లా ఎస్పి నరసింహ**

నవంబర్ 26 నిజం చెపుతాం (సూర్యాపేట) రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం నవంబర్ 26 పురస్కరించుకొని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం ముందు ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారు సిబ్బందితో కలిసి రాజ్యాంగ పీఠిక ను చదివి రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ రాజ్యాంగం అనేది ఒక వరమని దీనిని మనకు ప్రసాదించడానికి ఎంతో మంది మహానుభావులు కృషి చేశారు అని అన్నారు. ప్రతి ఒక్కరం రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకొని మహానుభావుల కృషికి గొప్పఘనత తేవాలని అన్నారు. ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే అది మనకు రాజ్యాంగం ఇచ్చిన వరమని గుర్తు చేశారు. కావున పౌరులందరూ రాజ్యాంగానికి చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



నాగారం నవంబర్26. నిజం చెపుతాం... మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మంగళవారం మామిడి సోమక్క మృతిచెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల ఖర్చులకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించారు. నివాళులర్పించిన వారిలో మందుల వెంకన్న, మామిడి కృష్ణయ్య, సత్తయ్య, ఆకారపు వెంకటయ్య, ఎర్ర సాయిలు, కడారి వెంకటయ్య, కొమరా సుదర్శన్, సాగర్, అందే పరశు రాములు, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




జడ్చర్ల నవంబర్ 26, (నిజం చెపుతాం)బిసి రిజర్వేషన్ల విషయంలో రేవంత్ సర్కార్ అన్ని తెలిసి బీసీలకు ఆశలు రేపి మాటతప్పి, తీవ్ర అన్యాయం చేసి నయవంచనకు గురి చేసిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు..బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లో 42% బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి బీసీలను మోసం చేసి అధికారంలోకి రావడానికి బీసీలను వాడుకొని నేడు 46 జీవోను తీసుకొచ్చి 17.08 శాతానికి పరిమితం చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం తగిన బుద్ధి చెప్తుంది అన్నారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చిన బీసీ ఉద్యమాన్ని ఆపేది లేదని మరింత ఉధృతంగా గ్రామీణ స్థాయిలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని, అవమానాన్ని వివరిస్తూ, జనరల్ స్థానాల్లో కూడా బీసీలను నిలబెట్టి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట తర్వాత కుల సర్వే అని బిల్లులు అని తర్వాత ఢిల్లీలో ధర్నా, ఆర్డినెన్సు , జీవోల పేరిట అడుగడుగునా ఇష్ట రాజ్యాంగ ముందుకు పోయి చట్టాలను, కోర్టు తీర్పుల నిబంధనలకు విరుద్ధంగా ముందుకెళ్లి ఈరోజు బీసీలను నయవంచనకు గురి చేసిందన్నారు..రేవంత్ మంత్రిమండలి లోని బీసీ మంత్రులందరూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి ఈరోజు 17.08 శాతానికి పరిమితి చేసిన మీరు బీసీ సమాజానికి ఏమి సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు.వెలుమల ప్రభుత్వాన్ని గద్దె దించి రెడ్డి రాజ్యం తెచ్చుకున్నందుకు బీసీలను ఒక పావుగా వాడుకొని గద్దెనెక్కి ఈరోజు రిజర్వేషన్ల హామీని విస్మరించి బీసీ రిజర్వేషన్లు తగ్గించి తీవ్ర అన్యానికి గురి చేయడం జరిగిందని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బుదిరి శేఖర్ పాల్గొన్నారు..

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కనీస వేతనాల హక్కును రక్షించాలి



ముున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి ఆకుల వెంకటేష్ మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శి.

జడ్చర్ల నవంబర్ 26, (నిజం చెపుతాం) తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ,ఉపాధ్యక్షురాలు, శివ లీల,యాదయ్య, లు మాట్లాడుతూ,మున్సిపల్ కార్మికుల్ని రాష్ట్రవ్యాప్తంగా పర్మనెంట్ చేయాలని,2వ పి ఆర్ సి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, రాష్ట్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఆదేశాలతో ఐ. ఎఫ్. ఎం.ఐ.ఎస్. ( ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ) పోర్టల్ లో కార్మికుల పేర్లు నమోదు చేస్తున్న సందర్భంగా, 60 ఏళ్ల పైబడిన కార్మికుల ఉద్యోగుల వివరాలు పొందుపరిచి వారి కుటుంబ సభ్యులకు మళ్లీ ఆ యొక్క ఉద్యోగాన్ని కల్పిస్తూ కొత్తగా ఆ యొక్క పోర్టల్ లో వారి పేరు కూడా నమోదు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఈ యొక్క ధర్నా కార్యక్రమం చేస్తున్నాము అని మరియు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడులు గా నోటిఫికేషన్ జారీ చేసినందున వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆ యొక్క నోటిఫికేషన్ రద్దు చేసుకోవాలని సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు,, అలాగే స్థానిక సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ కమిషనర్ కి సమస్యలు డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని ఇచ్చారు, స్థానికంగా మున్సిపల్ కార్మికులకు 2012 నుండి 2014 దాదాపు 177 దాదాపు మంది వారి యొక్క ఈపీఎఫ్. మినయించి వేతనాలు చెల్లించి. ఆ యొక్క ఈపీఎఫ్ నిధికి 40 లక్షల రూపాయలు చెల్లించిన, కార్మికుల వ్యక్తిగత ఈపీఎఫ్ అకౌంట్లో నేటికీ జమ కానీఅ టువంటి రూపాయలను వెంటనే జమ చేయాలని,, ఈపీఎఫ్. కార్యాలయం నుండి మున్సిపాలిటీకి 99 లక్షల రూపాయలు పెనాల్టీ కూడా విధించిన, ఆ యొక్క పెనాల్టీ రూపాయలు కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని, గత కమిషనర్ల నిర్వాకం వల్ల ప్రజాధనం దుర్వినియోగమైందని నాయకులు వాపోయారు.కార్మికులకు, ఉ ద్యోగులకు, రావలసిన డ్రెస్సులు సబ్బులు, నూనెలు, పనిముట్లు,చీపుర్లు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ అతి త్వరలో కార్మికుల వివరాలు ఈపీఎఫ్ఓ కార్యాలయానికి పంపిస్తామని ఆ యొక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మరియు కౌన్సిల్ ఆమోదమైన వెంటనే కార్మికుల రావలసిన, సబ్బులు, డ్రెస్సులు చీపుర్లు, పనిముట్లు అన్నీ అందజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కార్మికులు, అంజమ్మ మహేష్, రమేష్ విద్యాసాగర్, చంద్రకళ, శ్యామల, కళమ్మ యాదమ్మ, అలివేలు, శ్రీనివాసులు, పాండు గణేష్ సాయి, 60 మంది కార్మికులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లలను వదిలిన మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత



జడ్చర్ల నవంబర్ 26, (నిజం చెపుతాం) ప్రభుత్వం మత్సకారుల కోసం చేపట్టిన 100% రాయితీ తో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం లొలి భాగంగా బుధవారం ఊరకుంట చెరువు మరియు నల్లకుంటలి చెరువులో చేప పిల్లలను వదిలిన మున్సిపల్ చైర్పర్సన్‌లి కోనేటి పుష్పలత ఈ కార్యక్రమం లొ బాదేపల్లి మత్ససహకార సంగం సెక్రటరీ కృష్ణయ్య, ముదిరాజ్ సభ్యులు వెంకటయ్య, జంగయ్య, యాదయ్య మరియు కోనేటి నర్సిములు పాల్గొన్నారు

## పంచాయతీ రిజర్వేషన్లు బీసీలకు తీవ్ర అన్యాయం

### - బీసీ సంఘాల మండిపాటు

నేరడిగొండ నవంబర్ 26(నిజం న్యూస్, ప్రతినిధి )నేరడిగొండ మండలంలో గల 32 స్థానాలకు గాను ఎస్టీలకు 18 ఎస్సీలకు 02 జనరల్ 12 స్థానాలు కేటాయించగా బీసీలకు ఒక్క స్థానాన్ని కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం జరిగిందని మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మండిపడ్డారు. నేరడిగొండ మండలం లో వారు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాదాసు ప్రవీణ్ మాట్లాడుతూ ఇటీవల కేటాయించిన పంచాయతీ రిజర్వేషన్లలో 23% రిజర్వేషన్ల ప్రకారం లో గతంలో బీసీలకు మండలంలో 8 స్థానాలు కేటాయించగా నేడు 42 శాతం చెప్పి ఒక్క స్థానం కూడా కేటాయించకుండా ఉన్న స్థానాలను తీసివేశారని ఇది బీసీల పట్ల జరుగుతున్న అన్యాయం అని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ఈ సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. 23 శాతం రిజర్వేషన్లు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు. మాదాసు ప్రవీణ్. సింగారపు రమేష్. చిలకాడి పురుషోత్తం. డి నవీన్. ఓ రాజన్న. ఏ అనిల్. తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో చదివిపించారు



వేలేరు నవంబర్ 26(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల పరిధి కన్నారం గ్రామం శివారు ఇచ్చులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈరోజు బుధవారం రోజున కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం వేలేరు మండల నాయకులు వేల్పుల రవి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో విద్యార్థులతో చదివించారు అనంతరం వారు మాట్లాడుతూ ,నవంబర్ 26ను దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ దినంగా ఆచరిస్తూ, మన రాజ్యాంగ పీఠికలో ప్రతిధ్వనించే న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను స్మరించుకుంటున్నాము. ఈ రోజు, ప్రజాస్వామ్యానికి మూలస్థంభమైన రాజ్యాంగం రూపొందించిన ఘనత గల నిర్మాణ శిల్పులను కృతజ్ఞతతో స్మరించుకోవాలి. పౌరులందరూ రాజ్యాంగబద్ధ బాధ్యతలను గౌరవించి, దేశ అభ్యున్నతి కోసం కట్టుబడి ఉండటం సమాజ అభివృద్ధికి కీలకం. రాజ్యాంగ పీఠికలోని ఆదర్శాలను ఆచరణలో పెట్టి, సమానత్వం మరియు న్యాయం ఆధారమైన భారత నిర్మాణం కోసం మనం సమిష్టిగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి .వినయ్, ,కొలుగూరి మదనమ్మ, మిడిదొడ్డి లక్ష్మి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 26(నిజం చెపుతాం)భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని అధికారులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులను కాపాడే మహత్తర పత్రంగా నిలిచిందన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగం మార్గదర్శకమని పేర్కొన్నారు. పౌరులందరూ రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌలిక హక్కులు, కర్తవ్యాలు తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఉద్యోగి రాజ్యాంగ విలువలను పాటిస్తూ పారదర్శకత, నిబద్ధతతో పనిచేస్తేనే మంచి పాలన సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు.అనంతరం కలెక్టర్ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్మించేందుకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి






### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 26 (నిజం చెపుతాం)పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్ల పురోగతిని ఆమె సమీక్షించారు.నిర్మల్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని అంగసౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు. రేపటి నుండి మొదటి విడత నామినేషన్లు ప్రారంభం కానుండగా, ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా జరిగేలా కఠినమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఎట్టి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకుని భద్రతా బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి రాజీ ఉండబోదని, ఉల్లంఘనలకు వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పోలింగ్ కోసం అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనరీతో సహా అన్ని పోలింగ్ సామాగ్రిని ఇప్పటికే సంబంధిత మండలాలకు పంపిణీ చేసినట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఎఎస్పీలు అవినాష్ కుమార్, రాజీవ్ మీనా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా అడుగులు వేయాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



### - 413 ఆర్టికల్స్,13 షెడ్యూల్ లతో రాజ్యాంగం

### - రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం నవంబర్ 26,( నిజం న్యూస్)రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా.. మనమంతా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవమును పురస్కరించుకొని, బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగానికి సంబంధించిన ప్రతిజ్ఞను అందరితో కలెక్టర్ చేయించారుజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి డాక్టర్. బీఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగం అందించారని అన్నారు.ప్రస్తుతం మన రాజ్యాంగంలో.. 413 ఆర్టికల్స్,13 షెడ్యులు ఉన్నాయని అన్నారు. బ్రిటీష్ వారు 200 కు పైగా సంవత్సరాలు మనల్ని పాలించిన తరువాత మనకు స్వాతంత్ర్యం లభించిందని,మన రాజ్యాంగం రచించడానికి కమిటి ఎర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు చర్చించి,1949 నవంబర్ 26న తుది రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు.2015 సంవత్సరం నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నామని, దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు,న్యాయ నిపుణులు,వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారని, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని,డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో.. రాజ్యాంగం రూపొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాశ్,కలెక్టరేట్ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నవంబర్ 28 న పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగులకు ఆటల పోటీల నిర్వహణ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం నవంబర్ 26, (నిజం న్యూస్) నవంబర్ 28 న జిల్లాలోని, దివ్యాంగులకు ఆటల పోటీల నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో..తెలిపారు. పెద్దపల్లి జిల్లా లోని దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా.18 సం.. రాల లోపు,18 నుంచి 54 సంవత్సరాల వయసు వారికి ప్రత్యేకంగా అందులకు పరుగు పందెం,షాట్ పుట్,చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు పాట్ పుట్,జవలింగ్ త్రో,క్యారం బోర్డు పోటీలు, బదిరులకు ,పరుగు పందెం,జవెలింగ్ , షాట్ పుట్ పోటీలు, మానసిక వికలాంగులకు పరుగు పందెం,షాట్ పుట్ ఆట పోటీలు ఉంటాయని తెలిపారు. ఆట పోటీలు ఉదయం 08:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయము గ్రౌండ్ నందు ప్రారంభమగును.ఆసక్తి గల దివ్యాంగులు అందరు హాజరై విజయవంతం చేసి పాల్గొనవలసిందిగా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న ఏసు... తల్లాడ నవంబర్ 26 (నిజం చెప్తాం) ఈరోజు కల్లూరు మండలం ఓబల్ రావు బంజర్ గ్రామంలో ఉన్నటువంటి స్కూలును సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మరియు స్కూల్ హెచ్ఎం రవి టీచర్ సిహెచ్ రజిని ఎం కళ్యాణి సీతారాం అంగన్వాడీ టీచర్స్ ఆయా తదితరులు పాల్గొని స్కూల్ పట్ల విద్యార్థిని విద్యార్థులు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగినది అదేవిధంగా స్కూల్ కాంపౌండ్ ప్రారిగాడ విషయం మరియు స్కూలు ఇరుపక్కల కంప గురించి మాట్లాడటం జరిగినది పిల్లలకు భోజనం పట్ల ఆరోగ్యం పట్ల త్రాగునీర్పట్ల ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

# దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- భారత రాజ్యాంగం వర్ధిల్లాలి**
**- రాయిశెట్టి ఉపేందర్ మాదిగ జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత**



తొర్రూరు నవంబర్ 26(నిజం చెప్పుతాం)తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారుబీఈ సందర్భంగా జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూ 76వ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగం వర్ధిల్లాలి :ఈ దేశంలో ఉన్న మూఢనమ్మకాలను ,మూఢవిశ్వాసాలను, అసమానతులను ,తొలగించి కుల వ్యవస్థను నిర్మూలించి అందరూ సమానమనే భావన కల్పించే దే భారత రాజ్యాంగం 'భారత రాజ్యాంగ యొక్క ఆవశ్యకతను ఈ దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప దృఢ రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలలోకెల్లా భారత రాజ్యాంగం చాలా గొప్పది అని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం సార్వభౌమాధికారాన్ని తెలియజేసేదే భారత రాజ్యాంగం అని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు యువతకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను గొప్పతనాన్ని వివరించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉన్నదనిఅన్నారు ,,ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడిన వారిలో డాక్టర్ ధర్మారపు నాగయ్య రాయిశెట్టి వెంకన్న దోనుక ఐలయ్య మంగళపల్లి యాకయ్య రాయిశెట్టి యాకేందర్ మంగళపల్లి సుధాకర్ మంగళపల్లి చంద్రయ్య మంగళపల్లి మధు రాయిశెట్టి వెంకటేష్ ఈదురి రాము తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు





హుజూర్ నగర్ నవంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గురుకుల పాఠశాలభారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయిప్రథమంగా రాజ్యాంగ శిల్పి బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించడమైంది. విద్యార్థులు ఈ కార్యక్రమంలోఅనంతరం విద్యార్థులచే మాక్ పార్లమెంట్ ప్రదర్శన నిర్వహించబడింది. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులు పార్లమెంట్ ఎలా పనిచేస్తుందో ప్రాక్టికల్‌గా ప్రదర్శించి, మిగతా విద్యార్థులకు ఆ అనుభూతిని చూపించగలిగారు. ఇది విద్యార్థులలో చక్కటి రాజకీయ అవగాహనను పెంపొందించిందిఅదే విధంగా, కొద్ది మంది విద్యార్థులు భారత రాజ్యాంగ గొప్పతనం, పునాది విలువలు, హక్కులు మరియు కర్తవ్యాలపై చక్కటి ఉపన్యాసాలు ఇచ్చారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రెహానా బేగం గారు అదే విధంగా శైలజ, నస్రీన్ షబానా,జయ, నాగ జ్యోతి, సునీత,పావని, రవళి, ,రత్నకుమారి,ఉమ, జకీయ, పుష్పరాణి, మృదుల,స్వాతి,భవాని,ఉష, కళ్యాణి,స్వప్నసీమ, నజీమ సాబెర, సబీహ ఉషాలక్ష్మి,వసంత,, ఫర్హత్,దివ్య పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. వారు రాజ్యాంగంపై అవగాహన కలిగించడం, పౌర బాధ్యతలు నేర్పడం విద్యా వ్యవస్థలో భాగంగా తదితరులు పాల్గొన్నారు

## వైజ్ఞానీక ప్రదర్శనలో పాల్గొన శాసన సభ్యులు కూనమనేని సాంబశివరావు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26: (నిజం చెప్పుతాం న్యూస్) కొత్తగూడెం. విద్యాశాఖ ఆధ్వర్యంలో 26, 27 తేదీల్లో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని సేయింట్ మేరీస్ పాఠశాలలో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శన కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనమనేని సాంబశివరావు గారి అధ్యక్షతన జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వరవు మరియు శాసన సభ్యులు ప్రజా ప్రతినిధులు మరియు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబ్బీర్ పాషా గారు సేయింట్ మేరీస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిస్టర్ రూబీ జిల్లా సైన్స్ ఆఫీసర్ (%ఙూా%) సంపత్ కుమార్ కొత్తగూడెం %వీఙూ% మధురవాణి మీడియా ఇంచార్జి దస్తగిరి పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగ అవగాహనా సదస్సు పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 26(నిజం చెపుతాం)భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాజ్యాంగ అవగాహనా సదస్సు కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమానికి రాకముందు ఆయన నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ కూడలిలో ఉన్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాగేష్ షేట్కార్ మాట్లాడుతూ"డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత సమగ్రత, సమానత్వం, న్యాయాన్ని ప్రతిబింబించే దస్తావేజు. రాజ్యాంగం అందించే హక్కులు, బాధ్యతలపై ప్రతి పౌరుడు అవగాహన పొందడం సమాజ అభివృద్ధికి కీలకం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలుఅంబేద్కర్ పూలె సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్,నాథన్ ద్యాన్ని అడ్వకేట్,కృష్ణా సిర్గాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,అంబేద్కర్ వదులు,అంబేద్కర్ యువజన సంఘ నాయకులు,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బహుజన వర్గాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అత్యున్నతమైనది



హుజూర్ నగర్ నవంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ ప్రపంచ దేశాలలోని అన్ని రాజ్యాంగాలలో కెల్లా భారత రాజ్యాంగం సుదీర్ఘమైనదనీ, అత్యున్నతమైనదనీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో వారు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 వ తేదీన ఆమోదించబడిన సందర్భంగా ఈరోజును న్యాయ దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. 1612 వ సంవత్సరంలో ఆంగ్లేయులు భారత్ లోని సూరత్ ప్రాంతానికి చేరుకొని అక్కడ తమ వర్తకాన్ని ప్రారంభించి కాలక్రమేనా దేశవ్యాప్తంగా వారి వ్యాపారాన్ని విస్తరింప చేసుకొని 1857లో సిపాయిల తిరుగుబాటు తర్వాత భారత దేశ పాలన వ్యవహారాలలో జోక్యం చేసుకొని యావత్ భారతదేశాన్ని తమ ఆధీనంలోనికి తెచ్చుకున్నారని న్యాయమూర్తులు తెలిపారు. అప్పటినుండి ఆంగ్లేయులు తమకు అనుకూలంగా చట్టాలను తయారు చేసుకొని భారతీయులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా దేశ యావత్తు సంపదను దోచుకొని తమ దేశానికి తరలించారని పేర్కొన్నారు. తదుపరి జరిగిన భారత స్వాతంత్ర సంగ్రామం లో త్యాగధనుల కృషి ఫలితంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసి భారతానికి స్వాతంత్ర్య ఫలితాలు అందించారని న్యాయమూర్తులు స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత రాజ్యాంగ రూపకల్పన కొరకు కమిటీని ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నియమించి ఆ కమిటీ రూపొందించిన సుదీర్ఘమైన, లిఖితపూర్వకమైన ప్రపంచ దేశాలలోని ఇతర రాజ్యాంగాలలోకెల్లా మేటి అయిన రాజ్యాంగాన్ని నవంబర్ 26వ తేదీన ఆమోదించారని వారు గుర్తు చేశారు. భిన్నత్వంలో ఏకత్వం, ఉమ్మడి పౌరసత్వం, సార్వభౌమాధికార, గణతంత్ర, లౌకిక, సామ్యవాదం లాంటి అత్యున్నత మైన లక్షణాలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయన్నారు. కానీ కొన్ని పరిస్థితుల మూలంగా రాజ్యాంగాన్ని అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని వారు పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి శాంతియుతంగా సామరస్యపూర్వకంగా తమ జీవనాన్ని కొనసాగించాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాసరావు, షేక్ సైదా హుస్సేన్, భూక్య నాగేశ్వరరావు, కీతా వెంకటేశ్వర్లు, బానోతు శంకర నాయక్, జక్కుల వీరయ్య, మీసాల అంజయ్య, నాగరాజు నాయక్, బుడిగ నరేష్, నారాయణరెడ్డి, తదితర జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ఎస్ఐగా చిరంజీవి బాధ్యతల స్వీకరణ

**- శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి**



నాగారం నవంబర్ 26. నిజం చెపుతాం నాగారం నూతన ఎస్ ఐ గా ఎస్.చిరంజీవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నల్గొండ టూ టౌన్ నుండి ఆయన నాగారానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







హుజూర్ నగర్ నవంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన నూతన భవనాలు బిల్డింగ్ నిర్మాణ పనుల పరిశీలన,ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసినారు హుజూర్ నగర్ నియోజకవర్గ ఇరిగేషన్,పౌరసరఫరాల శాఖ మంత్రివఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టిన పలు ఇంటర్,డిగ్రీ కాలేజీ లనూతన బిల్డింగ్ నిర్మాణ పనులు,మరియు ఇరిగేషన్ శాఖ నూతన కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలనచేస్తున్న ఆర్ అండ్ బి అతిథి గృహం భవనాల పరిశీలన అనంతరం ఔటర్ రింగ్ రోడ్డు ప్రారంభోత్సవం,ఆర్ అండ్ బి అతిథిగృహం ఎదుట నూతనంగా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోటీ.పీ.సీ.సీ రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా సమ్మెట సుబ్బరాజు,బొడ్డు గోవిందరావు,గంజి శివ,రాయల వెంకటేశ్వర్లు,భార్గవ్ గౌడ్,కస్తాల దిల్ తదితరులు పాల్గొన్నారు

# జీవిత బీమా తో ధీమా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో చేరి అద్భుతాలు చేయవచ్చు

**- కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల**



నవంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిజూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన కళ్యాణం వెంకట అప్పయ్య టాటా ఏఐఏ లో చేరి అనతి కాలంలోనే గొప్ప విజయాన్ని సాధించి అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా గోల్డ్ కాయిన్ సీల్డ్ మరియు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ కొత్తగూడెం బ్రాంచ్ ఇంత గొప్పగా అభివృద్ధి చెందటానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న ఓనరులను గురించి చెప్పి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ గురించి క్లుప్తంగా చెప్పడం జరిగింది అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ చేతుల మీదుగాభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీస్ కొత్తగూడెంలో ప్రారంభించి సంవత్సర కాలం అయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చుంచుపల్లి మండలంలోని శ్రీ హనుమాన్ ఫంక్షన్ హాలు నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ అభివృద్ధికి కారకులైన లీడర్లను అడ్వైజర్ లను తమ చేతుల మీదుగా ప్రతి ఒక్కరిని సన్మానించినారు టాటా లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఒక బ్రాండ్ అది తెలియని వారు లేరు కాబట్టి టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ జీవితానికి రక్షణ కల్పిస్తుంది ముకుందరావు సార్ స్పీచ్ చాలా అద్భుతంగా చెప్పడం జరిగింది రాము సార్ మాట్లాడుతూ పేదవాడు పేదవాడుగానే ఉండకూడదని కష్టపడే వాళ్ళకి టాటా ఏఐఏ ఒక చక్కని ప్లాట్ ఫామ్ అని చెప్పారు అడ్వైజర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

# చిలుకూరు కాలవొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ కి ఘన సన్మానం



కోదాడ రూరల్, నవంబర్ 26 ( నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం ఉద్యమాల పురిటి గడ్డ, చిలుకూరు గ్రామ వాస్తవ్యులు, కాంగ్రెస్ పార్టీ ఉగ్గుపాలతో ఎదిగిన మహనీయుడు, కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, నేను అంటే నేనే, నేనంటేనే కాంగ్రెస్ పార్టీ అనే భావజాలంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకి సహాయ సహకారాలు అందిస్తూ, తన గ్రామంలో పార్టీ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ, అభయమిస్తూ, కాంగ్రెస్ పార్టీలోనే దినదినాభివృద్ధి చెందుతూ, కొన్ని శతాబ్దాలుగా చిలుకూరు గ్రామం కాల ఒడ్డున వెలిసిన శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్ర దేవాలయ ఎండోమెంట్ వారిచే గుర్తింపు పొంది చైర్మన్గా ఎన్నిక కాబడిన మన ప్రియులు, ఆరోగ్యం సరిగా సహకరించకపోయినా గ్రామంలో ప్రతి ఒక్కరి హృదయాలలో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోడారు వెంకటేశ్వర్లు కి చిలుకూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సొందు ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది ముస్లిం సోదరులు నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ కి బొకేలు అందించి, శాలువాలు ధరించి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ముస్లిం సహోదరులు చైర్మన్ తో పాటు గ్రామ శాఖ అధ్యక్షునికి కూడా ఘన సన్మానం చేసినారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, ఈ ఇరువురి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులలో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకొని గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు అయిన శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మన గ్రామాన్ని, మండలాన్ని అభివృద్ధి చేస్తారని, మరి ఇంకా భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సోందు, మహమ్మద్ ఈసూబ్, షేక్ జాన్ పాషా, షేక్ జిలాని, షేక్ మొగల్ షరీఫ్, షేక్ మీరా, షేక్ రహీం, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ నాజూమ్, షేక్ ఖాజా మొయినుద్దీన్ మొగల్ జాన్మియా, షేక్ దస్తగిరి, షేక్ హుస్సేన్ మియా, షేక్ జాన్ పాషా, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,.కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చందానగర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవం..



శేరిలింగంపల్లి, నవంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరిం చుకొని బుధవారం తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వారిత్య తుకారం నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాల్లయ్య హాజరయ్యారు చందానగర్ జిహెచ్ఎంసి మున్సిపల్ సర్కిల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాలయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ భారత రాజ్యాంగమే ఒక ఆయుధంగా నిలబడి ఉన్నది అని పేర్కొన్నారు అందుకు నేటి 76వ రాజ్యాంగ దినోత్సవమే సజీవ సాక్ష్యం భారతదేశంలోని విద్య, వైద్యం, ఉద్యోగ తదితర ఆర్థిక రాజకీయ సమాజక పరమైన న్యాయపరమైన చట్టపరమైన రంగంలో సైతం అనేక హక్కుల కల్పించబడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో దేవనూరి నరసింహ, లక్ష్మి, నవీన్, ఖాజ మియా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలి

**- కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్**



హుజూర్నగర్ మండలం నవంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్ నగర్ మండమ శ్రీనివాసపురం గ్రామంలో నూతన గ్రామ కమిటీ పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని రెక్కల కష్టం చేసి సంపదని సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉ ందని ఆవేదన వ్యక్తం చేశారు దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల దాటిన వ్యవసాయ కార్మికులకు తినడానికి తిండి ఉ ండటానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట కరువైందన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమి నుండి వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని అధికారంలోనికి వచ్చిన 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు ఇల్లు మంజూరు చేయటం సిగ్గుచేటు అన్నారు వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య వైద్యం అందించాలన్నారు వ్యవసాయ కార్మికుల సంపాదించి సంపాదనలు 90 శాతం విద్య వైద్యానికి ఖర్చు చేస్తున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సౌకర్యాలు మెరుగుపరచాలని 50 సంవత్సరాల నుండి ప్రతి ఒక్క వ్యవసాయ కార్మికులకు నెలకు 7,500 పింఛన్ ఇవ్వాలని వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వల్ల వారికి ఉపాధి కల్పించాలన్నారు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు పెండింగ్లో ఉ న్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వేతనాలు పెంచాలి అన్నారు అధిక ధరలలో నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఘోరంగా వైఫల్యం చెందాయి అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్నా పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని అత్యవసర వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు గ్రామ అధ్యక్షురాలుగా బంగారమ్మ కార్యదర్శిగా నూకల అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు తంగళ్ళ గోపరాజు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర నూకల లక్ష్మీనరసింహ కృష్ణారావు జింకల రాజేష్ నూకల ఆంజనేయులు బానోత్ చందా బానోతు సైదమ్మ బంగారు రాంనర్సమ్మ ఆవుల మల్లేశ్వరి నంబి రాములమ్మ నంది తిరుపతమ్మ నూకల వెంకటమ్మ జింకల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ లో నిలచిన నీటి సమస్య ను పరిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు..





**- మారబోయిన రవియాదవ్ స్వంత ఖర్చులతో ఎనిమిదో సారి నీరు మోటార్ లతో తొలగింపు..**

శేరిలింగంపల్లి, నవంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్-106లోని పాపిరెడ్డి కాలనీ ప్రాంతంలోని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటితో పూర్తిగా నిండిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని పాపి రెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జ్ లో మురుగు నీరు తొలగించిన మారబోయిన రవి యాదవ్ .సొంత ఖర్చుతో ఎనిమిదో సారి నీరు తొలగించడం జరిగింది. వర్షాకాలం అయిపోయి కూడా నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కానీ నాయకుడు కానీ ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ కానీ పట్టించుకోన్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జ్ నుండి 40 నుంచి 50 వేల వాహనాలు రోజు ప్రయాణిస్తాయి. చందానగర్,హుడా కాలనీ వెళ్ళడానికి ఈ అండర్‌పాస్ ఉపయోగపడుతుంది ప్రత్యామ్నాయ మార్గంగా లింగంపల్లి చుట్టూ తిరిగివెళ్లితే సుమారు 5 కిలోమీటర్ల దూరం అవుతుంది, అండర్‌పాస్ ఉపయోగిస్తే ఇది కేవలం 2%-%3 కిలోమీటర్లు పరిధిలో ఉంటుంది. దిశాబద్ధత లేకపోవడంతో లింగంపల్లి అండర్‌పాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ సంభవించటం, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం అనుభవించటం సాధారణం అయింది.మారబోయిన రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు సంబంధిత జి హెచ్ ఎం సి విభాగాలు, స్థానిక కార్పొరేటర్ కానీ నాయకులు కానీ ఈ సమస్య పరిష్కారాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, మోష తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని.**

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు.**

**- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు.**

**- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి.**

**- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్.**



మహబూబాబాద్,నవంబర్.26.టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు మహబూబాబాద్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి డాక్టర్ శబరీష్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి నవీకరించిన చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు ఈ సమావేశంలో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఈ.ఓ దక్షిణామూర్తి, పిడి హౌసింగ్ హనుమనాయక్, ఆర్డీవో సాయి చరణ్, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కృష్ణవేణి, డివిజన్ పంచాయతీ అధికారి పుల్లారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్, పర్యవేక్షకులు దామోదర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత. అదనపు ఎస్పి రియాజ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 26 ( నిజం చెపుతాం) రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని నారాయణపేట జిల్లా అదనపు ఎస్పి ఎండి.రియాజ్ హుల్ హక్ తెలిపారు.బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ పీఠిక ను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదివారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతు భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. అప్పటినుంచి భారత దేశం గణతంత్ర దేశంగా మారిందని చెప్పారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాత్రత్వం, వంటి హక్కులను అందిస్తుంది అని తెలిపారు. ఈరోజు మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవా లని, రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత దానికనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, శివశంకర్, నరేష్, పురుషోత్తం, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ

తొర్రూరు నవంబర్ 26 (నిజం చెప్పుతాం) లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం నరసయ్య ఆధ్వర్యంలో కస్తూరి ఉప్పలయ్య మృతి చెందడంతో వారి కుటుంబంలో సభ్యులతో మాట్లాడి నేత్రదానానికి ఒప్పించి వారి సమ్మతంతో నేత్రాలు సేకరించి ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ నేత్రదానం మరొకరికి ప్రాణదానమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కిరణ్ కుమార్,సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, మాజీ అధ్యక్షులు తమ్మి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ పై అవగాహన సదస్సు





మహబూబాబాద్, నవంబర్.26, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ రఘుపతి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం5వ తరగతి నుండి 8 వ తరగతి ఎస్సి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్న ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ 5వ తరగతి నుండి 8వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సి బాలురకు సంవత్సరానికి 1000/- బాలికలకు 1500 /- మరియు 9 వ తరగతి మరియు 10 వ తరగతి ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు డేస్కాలర్లకు 3500 /- హాస్టలర్స్ కు 7000 /- రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని. ఈ స్కీమ్ కి సంబంధించిన అర్హతలు 1. ఆదాయం ధృవీకరణ పత్రం 5 నుండి 8 తరగతుల వారికి 2,00,000/- మరియు 9 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2,50,000 /- ఆదాయం లోపు ఉండవలెనని 2. ఆధార్ కార్డు 3. కుల ధ్రువీకరణ పత్రం 4. బ్యాంక్ అకౌంట్ ఈ ధ్రువపత్రములతో విద్యార్థులు చదువుతున్న స్కూలుకు కేటాయించిన లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రత్యేక అధికారి తెలిపారు. ఇతర వివరములకు :తెలంగాణ పాస్.చాగ్.గోవ్.ఇన్ సందర్శించవలెనని అన్నారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి. వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెత్తతో నిండిపోతున్న రోడ్డు... నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు



జడ్చర్ల నవంబర్ 26, (నిజం చెపుతాం) ఇంట్లో గుప్పెడు చెత్త ఉంటే అదికాస్తబయటపడేస్తే..పరిశుభ్రత.. పారిశుధ్యం అంటూ గొప్పలు చెప్పి ఇంట్లో వారికి ఫైన్ వేస్తాం అనే పాలకులు నిత్యం లక్షల్లో వ్యాపారాలు చేస్తూ కనీసం చెత్తను బాధ్యతగా చెట్టబండిలో వేయకుండా ఇలా రోడ్ల మీద పడేస్తూ పట్టణాన్ని పరిశుభ్రం చేస్తున్న వ్యాపారులను ఎందుకు వదిలేస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం నేతాజీ చౌరస్తా నుంచి రైల్వే గేటు వరకు కుప్పలు తెప్పలుగా రోడ్ల మీద చెత్త పడేస్తున్నారు... వీరి కోసం మున్సిపల్ అధికారులు ఎందుకని సాయంత్రం చెత్త బండి నడపరు. ఒక వేళ నడిపిన కూడా వారు ఇలా చెత్త పడేస్తే ఎందుకని వారి పై చర్యలు తీసుకోరు. కార్మికులు కూడా మనుషులే కదా.. బాధ్యతలేకుండా వ్యవహరిస్తున్న ఇలాంటి వారిని ఏం చేయాలి... పట్టణం అంటే కనీస బాధ్యత కూడా లేకుండా వ్యవహరిస్తున్న ఈ వార్డులు ఏవో తెలుసా సాక్షాతూ మున్సిపల్ చైర్ పర్సన్ అలాగే మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లా వార్డు లు... మరి వీళ్లు ఏం చర్యలు తీసుకొంటారు చూడాలి.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజనుకలిసిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్

తొర్రూరు నవంబర్ 26(నిజం చెప్పుతాం) అమరావతి జిల్లా నవంబర్ 26 బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారత రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవ సందర్భంగా పోరంపర్ ఆర్టిఏ హుమన్ రైట్స్ లోకాయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ భాగంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు అమరావతి రాజధాని ప్రమాణ స్వీకారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా చైర్మన్ రాయపాటి శైలజను కలిసిన జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ. రాష్ట్రంలో మహిళలకు పూర్తిగా శాంతి భద్రతలు హక్కులకు రక్షణగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకొని మహిళల సమస్యల పట్ల వెంటనే స్పందించిన న్యాయం చేయాలని కోరారు.

# సర్పంచ్ ఎలక్షన్ల రిజర్వేషన్లలో బీసీలకు తీవ్రమైన అన్యాయం

**- "రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి"**
**- నూతన రిజర్వేషన్ల ప్రక్రియను రూపొందించిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి.**



తొర్రూరు నవంబర్ 26(నిజం చెప్పుతాం)ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సూచనమేరకు ఎన్నికల సంఘం విడుదల చేసిన సర్పంచ్ ఎలక్షన్ల రిజర్వేషన్ల కేటాయింపు షెడ్యూల్ లో బీసీలకు విధానపరంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో బుధవారం నాడు బీసీ నాయకులంతా నిరసనను తెలియజేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన కుమారస్వామి మాట్లాడుతూ, సర్పంచుల రిజర్వేషన్ల ప్రక్రియ రాష్ట్రంలో అత్యంత లోపభూయిష్టంగా ఉందని, రొటేషన్ పద్ధతని, లొట్టపీసు పద్ధతని, వాని బొంద బొష్నాకులని కారణాలు చెప్పి బీసీలకు మొండి చేయి చూపి, బీసీలను ప్రభుత్వాలు బొంద పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, 100% ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయితీల్లో సర్పంచ్ పదవికి రిజర్వేషన్ పరంగా ఎస్టీలకు కేటాయిస్తున్నట్లుగా అధిక బీసీ జనాభా ఉన్న గ్రామ పంచాయితీల్లో కూడా సర్పంచుల స్థానాలు చట్టబద్ధంగా బీసీలకే కేటాయించే విధంగా మార్చాలని దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు. దాదాపు 150 కులాల భాగస్వామ్యం ఉన్న బీసీల్లో, ఉదాహరణకు ఒక మండలంలో 40 గ్రామ పంచాయితీలు ఉంటే అందులో ఒకటో రెండో గ్రామ పంచాయితీలను బీసీలకు కేటాయిస్తే,150 కులాలకు ఏ విధంగానూ న్యాయం చేయలేమని, దీంతో చాలా బీసీ కులాలు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కోల్పోవడమే కాకుండా భవిష్యత్తులో బీసీలు వివిధ రంగాల్లో కనుమరుగయ్యే ప్రమాదం ఉంటుందని దొనికెన హెచ్చరించారు. కాబట్టి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.46 ను, రిజర్వేషన్ షెడ్యూల్ ను, ఎన్నికల నోటిఫికేషన్ ను రద్దు చేసి, బీసీల హక్కులకు, ఉనికికి విఘాతం కలిగించే ఈ రిజర్వేషన్ల ప్రక్రియను పునః సమీక్షించాలని అవసరమైతే కూలంకషంగా అధ్యయనం చేసి, గ్రామాల వారిగా కులాల శాతాన్ని పరిశీలించి, తిరిగి అన్ని కులాలకు తగినంత ప్రాధాన్యత దక్కే విధమైన రిజర్వేషన్ల ప్రక్రియను రూపొందించి, ఆ తర్వాతనే స్థానిక సంస్థలకు ఎలక్షన్లను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనపురం వెంకన్న, సముద్రాల సోమన్న, కొదునూరి సదాకర్, దొనక ఐలయ్య , మిట్టకోల లక్ష్మణ్, బౌరిశెట్టి అల్లా బాబు, గాదగాని రమేష్, బండారి మార్కండేయ, కస్తూరి పులేందర్, సూర యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్లను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్






**- సమస్యత్మక ప్రాంతాలపై దృష్టి పెట్టాలి- ఎస్పీ డా. శబరీష్**

మహబూబాబాద్, 26,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) జిల్లా ఎస్పీ డా శబరీష్ బుధవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్ను సందర్శించారు మొదట కేసముద్రం సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి యూ,ఐ,పెండింగ్ కేసులు, మర్డర్ కేసులు, దొంగతనాలు ఇతర వివరాలు ఎస్.ఐ క్రాంతి కిరణ్ ను ఆరతీశారు బౌగోలిక మ్యాప్ ద్వారా మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు సమస్యత్మక గ్రామాల గురించి అడిగి శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారు ఇనుగుర్తు సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలు అడిగారు కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ కాబట్టి ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహిస్తు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ సందర్శించి ఎన్నికల సమయంలో సమస్యలు, సమస్యత్మక ప్రాంతాల పై దృష్టి సారించాలన్నారు సిబ్బందితో మాట్లాడి వారికీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారుఆరోగ్యం పట్ల శ్రద్ధ వాహించాలని అన్నారు వారి వెంట కేసముద్రం సీఐ సత్యనారాయణ, కేసముద్రం ఎస్.ఐ క్రాంతి కిరణ్, ఇనుగుర్తి ఎస్.ఐ కరుణాకర్, నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## 75 ఏళ్ల రాజ్యాంగం పూర్తి చేసుకున్న సందర్భంగా





మహబూబాబాద్, 26,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ప్రతులు చేతపట్టి రాజ్యాంగం రక్షణ పరిరక్షణ కోసం పాటుపడతావని ప్రమాణం చేస్తూ అనంతరం జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో సంఘం జిల్లా కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ భారత ప్రజలమైన మేము మాకు మేము సమర్పించుకుంటున్నామని గొప్ప ఆదర్శంతో మొదలైన పీఠికలో అద్భుత లక్ష్యాలను నిర్దేశించుకుని తొలి ప్రధాని ఆధునిక భారత నిర్మాత నెహ్రూ ప్రభుత్వంలో రాజ్యాంగ అమలులోకి వచ్చింది ఆనాడు 30 కోట్ల మంది కి కూడా తిండి గింజలు సమకూర్చుకోలేక ఆకలితో అలమటించే దుస్థితి నుంచి ఇవాళ దేశంలో 140 కోట్ల మందికి సరిపడా ఆహార ధాన్యాలను స్వదేశంలోనే ఉత్పత్తి చేసుకునే సామర్థ్యానికి భారత్ ఎదిగింది ఎమర్జెన్సీ కాలాన్ని మినాయిస్తే ఈ 75 ఏళ్లలో రాజకీయ ప్రజాస్వామ్యం పార్లమెంటు శాసనసభల నుంచి గ్రామస్థాయి వరకు విస్తరించింది ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ఆయా ప్రజాస్వామిక సంస్థల్లో ప్రాతిరిధ్యాలు దక్కాయి స్వాతంత్ర రాజ్యాంగ వ్యవస్థలు దేశం కోసం స్వతంత్రంగా పనిచేశాయి పాఠశాలలు ఆస్పత్రులు రోడ్లు విద్యుత్ దీపాలు విమానాశ్రయాలు పరిశ్రమలు శాస్త్ర సాంకేతిక రంగంలో భారత్ ఎంతో అభివృద్ధి చెందింది మౌలిక నిర్మాణాన్ని సమకూర్చకుండా కాలనుగునమైన సవరణకు ఆస్కారం ఇవ్వడం కారణంగా 75 ఏళ్లుగా భారత రాజ్యాంగం సజీవతను సాధించింది సామాజిక ఆర్థిక రంగాల్లో నేటికీ కొన్ని అసమానతలు వివక్షతలు ఇంకా కొనసాగుతున్నప్పటికీ అనేక కోణాల్లో దేశం సాధించిన విజయాల ప్రస్థానం మాత్రం దేశ ప్రజలు గర్వంగా ఉందని చెప్పక తప్పదుభారత రాజ్యాంగం అంటే ఆది నుంచి గౌరవం లేని ఆర్ఎస్ఎస్ దాని భావజాలంతో ఏర్పడిన బిజెపి నేడు కేంద్రంలో అధికారాలు చేపట్టింది తమకు 400 ఎంపీ సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తామని కొందరు బిజెపి నేతలు బాహాటంగా ప్రకటించారు అసమానతల వివక్షతల మను ధర్మాన్ని తిరిగి ప్రతిష్టించాలని తెరవెనక హిందూ రాష్ట్ర మతత్వవాదులు ఆలోచన సాగిస్తున్నారని అన్నారు ఈ క్రమంలోనే రాజ్యాంగ వ్యవస్థను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వస్తుంది పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని సంక్షోభంలోకి నిడుతుంది ఈ సంక్షోభ నేపథ్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశ ప్రజలు ప్రజాస్వామిక వాదులు సేమ్ కాన్స్టిట్యూషన్ సేవ్ డెమోక్రసీ నినాదాలతో దేశమంత ఉద్యమ ఉద్యమిస్తున్నారన్నారు భారతదేశ వేల ఏళ్ల తాత్విక వారసత్వానికి రాజ్యాంగం ప్రతిబింబమని అన్నారు ఇది ఒక చట్టపరమైన పత్రం మాత్రమే కాదని అనేకమంది మహనీయుల ఆలోచనల తాత్విక ఆలోచనలు రూపొందిందని ఒక మాటలో భారత దేశ రాజ్యాంగం ఈ దేశపు డిఎన్ఏ అంటూ రాహుల్ గాంధీ ప్రచారం చేస్తున్నారు బిజెపి పాలు రాజ్యాంగ పైనా రాజ్యాంగ వ్యవస్థ పైన జరుగుతున్న కుట్రలను వ్యతిరేకంగా భారత ప్రజలు ఐక్యంగా పోరాల్సిన చారిత్రక అవసరం ఉందని రామ్మూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో చీపిరి యాకయ్య మందుల మహేందర్ మచ్చ వెంకన్న శ్రీను నరేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారతదేశ పౌరులకు రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగం



**-శాసనసభ్యులు వనమాడి కొండబాబు.**

కాకినాడ నవంబర్ 26 (నిజం ప్రతినిధి):సార్వభౌమ, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారతదేశ పౌరులకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రక్షణగా నిలిచిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేచర్లపేట నందు నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి కొండబాబు స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య శక్తికి, దేశ ఐక్యతకు కవచమని, భారతదేశంలోని ప్రతి పౌరుని హక్కులను కాపాడే గ్రంథం అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమని, దేశ ప్రజలకు న్యాయం స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు, బూరిగ ఆశీర్వాదం, %వీణ% ఖాన్, అంబటి చిన్న, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, బుంగా నాగరాజు, దౌర్ల చిట్టిబాబు, కోలా ఎల్లారావు, బొడ్డుపల్లి నాని, వరప్రసాద్, బత్తిన ఉమా, సాదే సత్తిబాబు, లిఖితపూడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాదలో కనుల పండుగగా షష్టి మహోత్సవం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 26..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయంలో షష్ఠి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించారు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సామంచి సత్యనారాయణ మూర్తి రథోత్సవాన్ని ప్రారంభించారు. చింతపల్లి వీరభద్రరావు చోడిశెట్టి వీరభద్రరావు, చక్కా చిన సోమరాజు వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దేవస్థానం ఈఓ షష్ఠి మహోత్సవం కార్యక్రమాలను పర్యవేక్షించగా,ద్రాక్షారామ స్టేషన్ ఎస్ ఐ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్వామి వారిని దర్శించి గ్రామస్థులు అందరికీ షష్ఠి మహోత్సవం శుభాకాంక్షలు తెలియ.



# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు విద్యార్థులతో, అధికారులతో కలిసి వహించిన జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్

బాపట్ల (నిజం చెపుతాం)జాతీయ ఐక్యత, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపికయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం విలువలను గుర్తించి పాటించడం శుభ పరిణామమని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యార్థులంతా దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. స్వాతంత్ర్యం రాగానే దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.వికసిత్త భారత్ దిశగా అడుగులు వేస్తోందని చెరుకుపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని శ్రావణ ప్రియ తెలిపారు. సుస్థిరాభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ శరవేగంతో పయనిస్తోందన్నారు. మేకింగ్ ఇండియా లక్ష్యంతో ప్రజాస్వామ్యంలో పాలకులు పనిచేస్తున్నారని వివరించారు. బయోటెక్నాలజీ, సాంకేతిక రంగం, పారిశ్రామిక రంగాలలో అనేక మైలురాళ్లను సాధిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన అందిస్తూ మంచి పాలనను పాలకులు అందిస్తున్నారని తెలిపారు.రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ప్రజలకు అన్ని హక్కులు లభించాయని చిన్నగంజాం మండలం పడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని తుషార చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆమోదించిన విషయాలను వివరించారు.అనంతరం మాక్ పార్లమెంట్ కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయిలో మాక్ పార్లమెంట్ కు ఎంపికై అమరావతికి వెళ్లిన వారిలో పి సహస్ర, ఎన్ వెంకట సూర్య మణికంఠ, కె ధనుష్, పి మోనిష్ జోయల్, జె భాగ్యశ్రీ, ఏ రాజశేఖర్, కె జెషన్య ఉన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఎంపిక అవార్డు పొందిన వారిలో టి కళ్యాణి, ఎం ఏబేజు, జె లీలా శ్రీ లక్ష్మి, షేక్ చాందిని, షేక్ సమీరా, జి అక్షయ, టీ చంద్రహాసిని, ఎన్ యాస్మిన్, కె గీతిక మాధురి లు ఎంపికయ్యారని డి ఈ ఓ పురుషోత్తం తెలిపారు.



# ఓట్ల కోసమే మహిళలకు చీరలు పంపిణీ





**- కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక**
**- పార్టీకి ద్రోహం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- మెజారిటీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవాలి**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 26 (నిజం చెపుతాం)

జిల్లా పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం మరియు దీక్షా దివాస్ ఏర్పాట్ల గూర్చి సన్నాహక సమావేశం జరిగింది.ఇట్టి సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు.కామారెడ్డి డిక్లరేషన్ లో 42శాతం బి.సి లకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశలు కల్పించి బి.సి లకు నమ్మకద్రోహం చేసిందని మొత్తంగా బి. సిలకు 17శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని కొన్ని జిల్లాలలో బి. సిలకు 3నుంచి 4శాతం రిజర్వేషన్లు అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు కె.సి.ఆర్ హయాములో జరిగిన అభివృద్ధి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమైన విషయాలను స్పష్టంగా వివరించాలని కోరారు.ప్రతి ఓటరును కలసి మహిళకు 2500,వృద్ధులకు 4000పించన్లు,రైతులకు బోనస్,రైతు భరోసా రైతు రుణ మాఫీ,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,తులం బంగారం,కె.సి.ఆర్ కిట్టు,ఆటో కార్మికులకు 15000,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వస్తున్నాయని ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపట్ల పోరాటం చేస్తున్న నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేయాలని కార్యకర్తల అభిప్రాయం మేరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు.మహిళకు చీరలు ఇచ్చి ఓటు వేయాలని ప్రభుత్వం అడుగుతుందని ఇట్టి మోసపూర్త మాటలు నమ్మొద్దని హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.దీక్షా దివాస్ ఘనంగా నిర్వహించాలి.కె.సి.ఆర్ ప్రాణాలు ఫణంగా పట్టి దీక్ష పూనుకున్న 29 నవంబర్ రోజు దీక్షా దివాస్ ఘనంగా నిర్వహించాలి అని తెలంగాణ రాక ముందు జరిగిన ఉద్యమం కె.సి.ఆర్ రాష్ట్రాన్ని సాధించిన విషయాలను ప్రజలకు,నవ యువకులకు తెలిపే విధంగా వేడుకలు ఉండాలని కోరారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణానికి 50,000 అందించిన అన్నందేవుల చంటి

తూర్పుగోదావరి జిల్లా (కడియం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 26..నిజం చెపుతాం న్యూస్..కడియం మండలం మురమండ గ్రామ పంచాయతీ పరిధిలోని దొరగారి తోట కాలనీ లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణానికి మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల వీర వెంకట సత్యనారాయణ చంటి,శంకుస్థాపన సందర్భంగా 50 వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు. చంటి మండలంలోని అనేక దేవాలయాలకు విరాళం అందించడమే కాకుండా తమ స్వీయ నిధులతో కూడా ఆలయాలు నిర్మించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నందేవుల చంటి కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# పోలింగ్-నామినేషన్ కేంద్రాలను అకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ





**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**
**- శాంతి%-%భద్రతలో రాజీకి తావులేదు ఎస్పీ కఠిన హెచ్చరిక**
**- ఎన్నికల శాంతి భద్రతలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పీ స్పష్టమైన హెచ్చరిక**
**- పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా వ్యవస్థలపై సమగ్ర పరిశీలన**
**- సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 26 (నిజం చెపుతాం)

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల నేపధ్యంలో పెద్దమందడి, ఖిలా ఘనపూర్ మండలాలలో ఉన్నా మండల పరిషత్ కార్యాలయాలను పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ రిసీవింగ్ సెంటర్లను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఎన్నికల ప్రక్రియ పవిత్రమైనది. దాన్ని భంగం పెట్టే ప్రయత్నం చేసే ఎవరైనా వ్యక్తి, గుంపు లేదా ఏవైనా రాజకీయ మూలకాలు ఎంత పెద్దవారైనా తక్షణం కఠిన చర్యలు తప్పవు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయి పోలీసు బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకున్నాం.సెన్సిటివ్, హైసెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం.ఎన్నికల సమయంలో బెదిరింపులు, డబ్బు%-%మద్యం పంపిణీ, అనైతిక ప్రలోభాలు, బలవంతపు ప్రచారం వంటి కార్యకలాపాలు గమనించిన వెంటనే దయచేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజల భద్రత %-% ఎన్నికల శాంతి %-% చట్టపరమైన క్రమం మూడు అంశాలపై ఎలాంటి రాజీ లేదు. ప్రజలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో నామినేట్ అవ్వాలి. ఎవరి ఒత్తిడి, ఎలాంటి జోక్యం సహించమని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్, కొత్తకోట సిఐ, రాంబాబు , పెద్దమందడి ఎస్సై, శివకుమార్, ఘనపూర్ ఎస్సై, వెంకటేష్, డిసిఆర్బిఎస్సై, తిరుపతిరెడ్డి, పెద్దమందడి ఎంపీడీవో, పరిణత, ఘనపూర్ ఎంపీడీవో, విజసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎస్పీ





**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**
**- జిల్లా న్యాయవ్యవస్థ-పోలీసు వ్యవస్థల సమన్వయంపై విపులమైన చర్చ**
**- శాంతి-భద్రతల బలోపేతానికి సంయుక్త చర్యలపై దృష్టి**
**- నూతన ఎస్పీ మర్యాదపూర్వక భేటీ - జిల్లాలో న్యాయపాలన బలోపేతానికి సానుకూల సంకేతాలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 26 (నిజం చెపుతాం)

వనపర్తి జిల్లా పోలీసు అధికారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం, శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ బుధవారం జిల్లా ప్రథమ న్యాయస్థానంలో అధికారికంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం.ఆర్. సునిత ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శ్రేయోభిలాషల్ని తెలియజేశారు.జిల్లా శాంతి%-%భద్రతల పరిరక్షణ, నేర నివారణ చర్యలు, కోర్టు%-%పోలీసు విభాగాల పరస్పర సహకారం, ప్రజా సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు విపులంగా చర్చించారు.జిల్లా శాంతి, న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు న్యాయ%-%పోలీసు విభాగాల కోర్టు ఆదేశాల అమలులో ఖచ్చితత్వం, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయాలని అభిప్రాయపడ్డారువనపర్తి జిల్లా అభ్యున్నతి, శాంతి%-%సమాధానాల పరిరక్షణ దిశగా న్యాయ మరియు పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం మరింత బలపడేందుకు పరస్పర నిబద్ధతను వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్‌తో జాక్‌పాట్.. తెలంగాణలో ఒకే కుటుంబానికి సర్పంచ్, రెండు వార్డు పదవులు!

**- వికారాబాద్ జిల్లాలో.. గ్రామంలో ఒకే కుటుంబానికి పంచాయతీ పగ్గాలు**
**- ఎస్టీ రిజర్వేషన్‌తో మారిన భీమప్ప కుటుంబం తలరాత**
**- గ్రామంలో ఒకే ఒక్క ఎస్టీ కుటుంబం ఉండటంతో కలిసొచ్చిన అదృష్టం**
**- సర్పంచ్‌తో పాటు రెండు వార్డు సభ్యుల పదవులు కూడా వారివే**




స్థానిక సంస్థల ఎన్నికలు ఓ నిరుపేద కుటుంబానికి ఊహించని అదృష్టాన్ని తెచ్చిపెట్టాయి. రిజర్వేషన్ల పుణ్యమా అని ఒకే కుటుంబానికి సర్పంచ్‌తో పాటు రెండు వార్డు మెంబర్ల పదవులు దక్కనున్న ఆసక్తికర ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ పరిణామం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే.. బషీరాబాద్ మండలం మతన్‌గౌడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని ఈసారి ఎస్టీ అభ్యర్థికి రిజర్వ్ చేశారు. అయితే, 494 మంది ఓటర్లు ఉన్న ఆ గ్రామంలో ఎరుకల భీమప్ప కుటుంబం మాత్రమే ఏకైక ఎస్టీ కుటుంబం. దీంతో సర్పంచ్ పదవి భీమప్ప కుటుంబానికే దక్కడం ఖాయమైంది. గ్రామంలో చీపుర్లు, బుట్టలు అల్లుకుంటూ భార్య వెంకటమ్మతో కలిసి భీమప్ప జీవనం సాగిస్తున్నారు.కేవలం సర్పంచ్ పదవే కాకుండా, ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళకు రిజర్వ్ చేసిన రెండు వార్డు స్థానాలు కూడా వీరి కుటుంబానికే దక్కనున్నాయి. భీమప్పకు ఇద్దరు కుమారులు ఎల్లప్ప, మహేశ్, కోడళ్లు సప్న, సుజాత ఉన్నారు. కుమారులు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.గ్రామంలో వేరే ఎస్టీ కుటుంబం లేకపోవడంతో ఈ మూడు పదవులు ఏకగ్రీవంగా భీమప్ప కుటుంబానికే దక్కనున్నాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా మార్చేస్తాయని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఊహించని విధంగా వచ్చిన ఈ రాజకీయ అవకాశం వారి జీవితంలో కొత్త వెలుగులు నింపబోతోంది.

# యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణి పరీక్షను నిర్వహించిన పాక్ నేవీ

కరాచీ: పాకిస్తాన్ నావికాదళం దేశీయంగా అభివృద్ధి చేసిన నౌక-ప్రయోగించే యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిందని సైన్యం తెలిపింది. ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (%ఖూ=%) విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ పరీక్షను మంగళవారం స్థానికంగా ఉత్పత్తి చేయబడిన నావికా వేదిక నుండి నిర్వహించబడింది. ఇది దేశ రక్షణ సామర్థ్యాలను పెంచుతుందని, పాకిస్తాన్ నావికాదళం తన కొత్త ఓడ-ప్రయోగ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. ఇది సముద్ర, భూ లక్ష్యాలపై ఖచ్చితమైన దాడి పనితీరును ప్రదర్శించిందని, స్వదేశీ క్షిపణి అభివృద్ధిలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తుందని ఐఎస్పీఆర్(%ఖూ=%) తెలిపింది.ఇస్లామాబాద్ దాని నావికా దాడుల సామర్థ్యాలను విస్తరించడంలో ఇది ఒక పెద్ద విజయంగా పేర్కొంది. ఇది మెరుగైన దీర్ఘ-శ్రేణి నావికా రక్షణ సామర్థ్యాల కోసం అధునాతన మార్గదర్శక వ్యవస్థ, యుక్తి మెరుగుదలలను నిర్ధారించిందని సర్వీస్ ప్రెస్ రిలీజ్ తెలిపింది. నవంబర్ 25న జరిగిన ఈ పరీక్షలో పాకిస్తాన్ నేవీ ఉపరితల నౌక నుండి %ూాదీవీ% ప్రయోగం మొదటి బహిరంగ ప్రదర్శనను వీక్షించడానికి నావికాదళ ప్రధానాధికారి, సీనియర్ శాస్త్రవేత్తలు మరియు ఇంజనీర్లు కలిసి వచ్చారు. ఈ ప్రాంతంలో మారుతున్న నావికా వ్యూహాల కారణంగా దేశీయ ఉపరితల వ్యతిరేక యుద్ధ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ వ్యవస్థ ఒక పెద్ద చొరవలో భాగంగా పనిచేస్తుంది.ఈ ప్రయోగం పాకిస్తాన్ సాంకేతిక పురోగతిని చెబుతుందని, పెరుగుతున్న వివాదాస్పద జలాల్లో జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడంలో సేవ, నిబద్ధతను పునరుద్ఘాటించిందని నేవీ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది.

